# రమ్యభారతి

సాహిత్య త్రైమాస పత్రిక

మే- జులై 2017 వెల.రూ.10/-









❊ ఘనంగా 'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం' ఆవిర్భావ వేడుకలు

❊ 10వ సోమేపల్లి పురస్కార కథలపోటీ ప్రకటన

# రమ్యభారతి
సాహిత్య త్రైమాసపత్రిక

సంవత్సర చందా : రూ.40/- | జీవిత చందా. రూ.1000/-



రచనలు పంపవలసిన చిరునామా :

సంపాదకుడు, 'రమ్యభారతి' సాహిత్య త్రైమాసపత్రిక,

పి.బి.నెం.5, 11-57/1-32 రెండవ అంతస్తు, జె.ఆర్. కాంప్లెక్స్, రజక వీధి,

విజయవాడ-520 001. ఫోన్ : 92474 75975

Email: ramyabharati_quarterly@yahoo.co.in

సంపాదకుడు :
**చలపాక ప్రకాష్**

గౌరవ సంపాదకులు :
**సోమేపల్లి వెంకట సుబ్బయ్య**

గౌరవ సలహాదారులు:
**వేముల హజరత్తయ్యగుప్త**



సంపుటి: 14 సంచిక: 2

మే - జులై 2017


## విషయసూచిక...


మీతో ఓ నిముషం ........................................4

సోమేపల్లి పురస్కారాల కథల పోటీ ప్రకటన ........................5

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆవిర్భావ వివరాలు ....................6

సమీక్ష ................(శీర్షిక)................13

కొత్త ఆవిష్కరణలు .............. (శీర్షిక) ...............17

సభలు- సమావేశాలు ........................................18

పండుగ జరుపుకుందాం( కథ)........ యం.ఎస్.శాయిబాబు ...........19

సభలు-సమావేశాలు ........................................23

అభిరుచి .............. (శీర్షిక) ...............24

మాటకందని మౌనం (కథ) ...... మంత్రవాది మహేశ్వర్ ...........25

నేను సైతం .............. (శీర్షిక) ...............28

పుస్తక ప్రచురణకర్తలు విధిగా పాటించవలసిన ప్రాథమిక కర్తవ్యాలు (ప్రత్యేకం)..........29

నానీలు ........................................30

లేఖాభారతి ........................................31

తాపత్రయం (కథ)......... వియోగి.................... ..........32

సాహిత్య వార్తలు ........................................37

కొత్త ఆలోచన .............. అడిగోపుల వెంకటరత్నం ..............38

భావాల గది (కవిత) .............. పెళ్ళకూరు జయప్రద ..............39


ముఖచిత్రం:

'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం' ఆవిర్భావ చిత్రం

# నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో సువార్ణాక్షరాలతో లిఖించుకున్న 'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘ' ఆవిర్భావం




**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి శ్రీ మండలి బుద్ధప్రసాద్, డా॥ పాపినేని శివశంకర్, సోమేపల్లి, బి.హనుమారెడ్డి, రసరాజు తదితరులు**

**2017** మే 13, 14తేదిలు – ఈ రెండురోజులు తెలుగు సాహిత్యచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకున్న తేదిలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నవ్యాంధ్రప్రదేశ్‌గా రూపొందిన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో, ఈ రెండు తేదిలూ చారిత్రాత్మక ఘట్టాలుగా అభివర్ణించవచ్చు. కారణం, ఆ రెండు తేదిలలో 'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం' ఆవిర్భవించిన రోజులు. దానికంటూ చరిత్రలో కొన్ని కొత్తపుటలు తెరిచి లిఖించుకున్న రోజులు.

నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో... గలగలా పారే కృష్ణమ్మ నది ఒడ్డున... మండుతున్న ఎండలను సైతం లెఖ్కచెయ్యకుండా 'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం' నూతన ఉషస్సు తేజోకాంతులతో పురుడుపోసుకున్న రోజు.

ఆ రోజు–

ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డునున్న విజయవాడ నగరంలోని కార్ల్‌మార్క్స్‌రోడ్డులో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలు వేదికై అనేక బెలూన్లు, పూలమాలలతో అందంగా అలంకరింపబడి ఆహుతుల కళ్ళను కనువిందై ఆకర్షింపచేస్తూ 13 జిల్లాల రచయితలతో కూడిన 'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం' మే 13వ తేది ఉదయం ఆవిర్భవించింది.

డాక్టర్ అద్దేపల్లి రామ్మోహనరావు సాహిత్య వేదికపై ఆ రోజు ఉదయం 10గంటలకు మద్దినేని

**కొత్త పుస్తకం: కడప రామకోటి.. రామకథ, రచన: అలపర్తి పిచ్చయ్య చౌదరి, పుటలు: 28; వెల.రూ.10/–; ప్రతులకు: రామకోటి అశ్వర్థ నారాయణ, పక్కీరు పల్లి, కడప**

తొమ్మిదవ జాతీయస్థాయి చిన్నకథలపోటీలలో

ప్రోత్సాహక **సోమేపల్లి సాహితీ పురస్కారం** పొందిన కథ



# పండుగ జరుపుకుందాం



## - యం.యస్.శాయిబాబు

**9949553303**



"ప్రతి సంవత్సరం లాగా కాకుండా ఈసారి ఏమిటిదంతా!? మన అపార్ట్‌మెంట్స్‌లో బర్త్‌డే పార్టీలు మొదలుకొని, పెళ్ళిళ్ళ వరకూ కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరం కలిసే చేసుకుంటున్నాం కదా!'' అన్నారు పరంధామయ్యగారు.

"ఇది ఫంక్షన్ గాదుకదా! వినాయకుడి బొమ్మ పెట్టటం మరి. ఇప్పటివరకూ మన అపార్ట్ మెంట్‌లో వినాయకుడి బొమ్మ పెట్టలేదు. ఈసారి పెడదామని..." అన్నాడు సంజీవ్.

"ఓకే! నేను కాదనటంలేదు. మూడు బొమ్మలు దేనికని అడుగుతున్నాను'' అన్నారు పరంధామయ్యగారు.

"అదేమిటి... అలా అంటారు!? మన కులం వాళ్ళదొకటి, సుబ్బారావు కులం వాళ్ళది ఒకటి, వెంకట్రావ్ కులం వాళ్ళది ఒకటి. ఈ ఫ్లాట్స్‌లో ఈ మూడు కులాలేగా వుంది" అన్నాడు సంజీవ్.

నివ్వెరపోయారు పరంధామయ్యగారు. "రేపు మీటింగ్ వేయండి. అందరం కూర్చుని మాట్లాడుకున్న తరువాత వ్యవహారాన్ని సెటిల్ చేద్దాం" అన్నారు.

మర్నాడు మీటింగ్‌లో కూడా ఏమీ తేలలేదు. అంతేకాదు... అందరూ మూడు కులాలుగా విడిపోయేటట్లుగా వున్నారు.

**వార్త:** జులై 9న విజయవాడలో 'ది విజయవాడ టైలర్స్ అసోసియేషన్' ఆధ్వర్యంలో వి.వెంకట్రావు రచన 'మారిపోయెరా కాలం' ఆవిష్కరణ సభ జరిగింది.

మీటింగ్‌లో సంజీవ్ మాట్లాడుతూ– "ఈ గ్రామం చాలా పెద్దది. దగ్గర పట్నంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు చాలావున్నాయి. వాటిల్లో పనిచేసే మనం... పల్లెవాతావరణం ప్రశాంతంగా వుంటుందని ఇక్కడ అద్దెలకు వుంటున్నాం. ఈ గ్రామంలో ఇదొక్కటే అపార్ట్‌మెంట్.

గ్రామంలో పాతిక వరకూ రోడ్లు వున్నాయి. గ్రామంలో కులాలవారీగా కంటే వీధుల వారిగానే... ఎవరి వీధిలో వారు ఒక బొమ్మ చొప్పున పాతిక బొమ్మలు, ఒకరిని మించి ఒకరు పెద్దపెద్దవి తేవటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అటువంటిది... మనం కులాల వారీగా మూడు బొమ్మలు పెట్టుకుంటే తప్పేంటి?" అని అడిగాడు.

వెంటనే పరంధామయ్యగారి మదిలో 'రజియా' మెదిలింది. పరంధామయ్యగారు లేచి నిలబడి... "ఒక్కరోజు ఆగండి. నేను ఒకవూరు వెళ్ళి వస్తాను. రేపు రాత్రికి మరల ఇక్కడ అందరం కలుద్దాం... అప్పుడు అన్ని విషయాలూ మాట్లాడుదాం" అన్నారు.

సంజీవ్ వెంటనే... "వయస్సులో ఇక్కడున్న అందరికంటే మీరు పెద్దవారు. మీ మాట ప్రకారమే కానిండి. రేపు రాత్రికి మరల సమావేశం అవుదాం" అన్నాడు.

పరంధామయ్యగారు ఆ గ్రామం వెళ్ళి సాయంత్రానికి జేబులో ఒక 'పెన్‌డ్రైవ్' పెట్టుకుని మరల అపార్ట్‌మెంటుకు చేరుకుని... సమావేశ స్థలంలో ఒక టీ.వీ.ని ఏర్పాటుచేసి... మిగిలిన అందరికోసం వేచివున్నారు.

అందరూ రాగానే– "మీకు ఒక గ్రామంలో జరిగిన కార్యక్రమాన్ని చూపుతాను. ఇది చూసి మీ అభిప్రాయాలు చెప్పనక్కరలేదు. ఊరికే చూడండి చాలు" అంటూ పెన్‌డ్రైవ్ పెట్టి ఎల్.ఇ.డి టీవీని ఆన్ చూసారు.

బుల్లితెర మీద ముందుగా ఒక ఎనభై సంవత్సరాల వృద్ధుడు కనిపించి–

"అందరికీ నమస్కారం. నా పేరు గోవిందరావు. నేను ఈ గ్రామానికి సర్పంచిని. నాలుగు నెలల క్రితం మా గ్రామం ఈ మండలంలో బాగా వెనుకబడి వుండేది. ఇప్పుడు జిల్లాలోనే ముందుంది. అందుకు కారణం– మాగ్రామాన్ని దత్తత తీసుకున్న 'రజియ" చెప్పటం అపాడాయన.

వెంటనే తెరమీద పాతిక సంవత్సరాలలోపు వయస్సుగల ఒకామె కనబడింది.

"నా పేరు రజియా. నేను ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని... ఏమి చేయాలి! ఎలా చేయాలి? అని ఆలోచించి సర్పంచ్ గారికి చెబితే... వారు నన్ను మన్నించి, చిన్నదానివైనా నా మాటలకు విలువనిచ్చి... ప్రజలతో మాట్లాడి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళారు. నేను వారిని 'తాతయ్యా' అని పిలుస్తుంటాను. అందుకు వారెంతో సంతోషించి 'నాకు మనుమరాలు లేని లోటు తీర్చావమ్మా' అంటుంటారు.

ఈ గ్రామంలో చేసిన పనులను ముందుగా చెబుతాను. ప్రజల శ్రమదానంతో, ధనవంతులు ఇచ్చిన విరాళాలతో, కొంత నా డబ్బుతో... ముందుగా రోట్లమీద వున్న గుంతలను పూడ్చాం. తరువాత ప్రభుత్వ నిధులతో తారురోడ్లు, సిమెంటు రోడ్లు వేసాం. నీరు నిల్వకుండా, మురుగునీరు చేరి దోమలు రాకుండా పక్కా సైడ్‌కాల్వలు తీయించి, కాలువల ప్రక్కన, ఇళ్ళ పరిసరాలలో నిమ్మగడ్డిని పెంచాం. చదువురాని వారికి, వచ్చినవారి చేత చెప్పిస్తున్నాం. ఒకొక్క సమస్యనూ పరిష్కరించుకుంటూ అభివృద్ధి మార్గంలో వెళుతున్నాం.

నా దృష్టిలో వృద్ధి వేరు, అభివృద్ధి వేరు. వృద్ధి అంటే వున్నది రెట్టింపు అవటం. అభివృద్ధి అంటే... వృద్ధితోపాటుగా.. మార్పుకూడా ఉండటం.

అభివృద్ధి అంటే.. అన్నిరకాలుగా,

**సుభాషితం : వాడని ఇనుము తుప్పు పడుతుంది.**
**పారుదల లేని నీరు స్వేచ్ఛతను కోల్పోతుంది.**
**బద్ధకం మెదడుకున్న శక్తిని హరించి వేస్తుంది.**

## తొమ్మిదవ జాతీయస్థాయి చిన్నకథలపోటీలలో ప్రోత్సాహక సోమేపల్లి సాహితీ పురస్కారం పొందిన కథ



# మాటకందని మౌనం

– మంత్రవాది మహేశ్వర్
9441420962

ఎప్పటిలాగే బాల్కనిలోకి వచ్చి నిలబడింది చిత్ర. పదిహేడవ అంతస్తులో ఉన్న ప్లాటు. ఏం తోచక చూస్తున్న ఆమెకు కింద వెడుతున్న జనం సముద్రంలో అలల్లా కనిపిస్తున్నారు.

ఆలోచనలు పెళ్ళికి పూర్వం తను తన పల్లెటూర్లో గడిపిన రోజుల్లోకి లాక్కెళ్ళాయి. స్నేహితురాళ్ళు, బంధువర్గం అంతా తన అదృష్టానికి ఎంత అసూయ చెందారో తలుచు కుంటే నవ్వొస్తుంది.

"నువ్వు చాలా అదృష్టవంతురాలివే చిత్ర... ఈ ఊరు... ఈ సందులు, గొందులు కాకుండా హాయిగా పెద్ద సిటీకి వెళ్ళిపోతున్నావు" అని ఒకరంటే–

"ముంబాయి, ఢిల్లీలాగా మెట్రోనే హైదరాబాదు. నా చిన్నప్పటికి, ఇప్పటికీ ఎంత తేడానో... పెద్ద పెద్ద బిల్డింగులు... వెడల్పయిన రోడ్డు... బారెడు జనం" మరొకరు.

"వెళ్ళడానికి బోలెడన్ని ప్రదేశాలు" అని ఇంకొకరు.

స్నేహితులు అలా అంటుంటే తనకీ చాలా ఉత్సాహంగా అనిపించింది. వాళ్ళలా ఈర్ష్య పడడం సహజమనుకుంది.

'ఈ చిన్న ఊర్లో ఏమీ తోచదు. వెళ్ళడానికి ప్రదేశాలు ఏమున్నాయని... విసుగ్గా ఉంటుంది. చూసిన ముఖాలే చూడటం... అదే హైదరాబాద్ అయితేనా, అక్కడి వాళ్ళకు తోచకపోవడమనేదే ఉండదు'.

'రాత్రీపగలు మిషన్లలా మనుషులు పని చేస్తూనే ఉంటారు. ఎప్పుడూ ఉత్సాహమే. సూర్యుడు ఎప్పుడు ఉదయిస్తాడో, ఎప్పుడు అస్తమిస్తాడో కూడా తెలియనంత బిజీ అంతా'.

అన్నీ విని ఎన్నెన్నో ఊహలతో హైదరాబాద్‌లో అడుగుపెట్టిన చిత్రకు నెమ్మదిగా అర్థమయింది. ఇక్కడి ఉరుకు పరుగుల జీవితాల్లో సంతోషం లేదని... పక్కనున్న వాళ్ళు కూడా ఎవరో తెలియని పరిస్థితి. ఎవరు భర్తో, ఎవరు స్నేహితుడో అర్థంకాని దుస్థితి. ఏడాదైనా నిండకముందే పసివాళ్ళను 'కేర్' సెంటర్లలో పడేసి, బేరుమన్నా పట్టించుకోకుండా ఉద్యోగాలకు పరుగులు. పిల్లలు స్కూళ్ళనుంచి వస్తున్నారో, జైళ్ళ నుండి వస్తున్నారో అర్థంకాని పరిస్థితి.

అదే ఊర్లో– చూడగానే ఓ పలకరింపు. అందరూ అందరికీ తెలుసుంటారు. పేరుపెట్టి ప్రేమగా పిలుస్తారు. బాగోగులు అడుగుతారు.

ఇక్కడ హైదరాబాద్‌లో– బాల్కనీలోంచి చూసినా, దిగి కిందకు వెళ్ళినా అంతా కొత్తే. ఎప్పుడూ కొత్తే. ఒక్క పరిచయమున్న ముఖం కనిపించదు. పక్క ఫ్లాటులో వాళ్ళూ బిజీ.

వార్త : జూన్ 15న విజయవాడలో 'సాహితీస్రవంతి' ఆధ్వర్యంలో 'శ్రీశ్రీ వర్ధంతి సభ'– శ్రీశ్రీ పై రచించిన పుస్తకావిష్కరణలు జరిగాయి.

# పుస్తక ప్రచురణకర్తలు విధిగా పాటించవలసిన ప్రాథమిక కర్తవ్యాలు



**చా**లామంది కవులు, రచయితలు తమ వివిధ పత్రికలలో ప్రచురించుకున్న రచనలను సంపుటాలుగా ప్రచురించుకుంటు ంటాను. అలా ప్రచురించుకున్న పుస్తకాలను తమకు తెలిసిన పలువురికీ తమ రచన గొప్పదనాన్ని తెలుపుకు నేందుకు (కీర్తి కోసం) ఉచితంగా పంచుతూ ఉంటారు. కాని అటువంటి పుస్తకాలు పబ్లిక్ లైబ్రరీస్ భద్రపరిచి భవిష్యత్ తరాలకు అంది స్తాయని... రాష్ట్ర, జాతీయ గ్రంథాలయ సంస్థలు కొనుగోలుచేస్తాయని, అసలు ప్రతి ప్రచురణకర్తా తమ ప్రచురణని పబ్లిక్ లైబ్రరీస్ యాక్ట్ ప్రకారం తమ పుస్తకాన్ని విధిగా రిజిస్టర్ చేసుకోవాలని చాలా మంది కవులు, రచయితలకు తెలియదు.

**ప్రచురణకర్త యొక్క ప్రాథమిక కర్తవ్యం:**

అసలు ముందుగా పుస్తకం ప్రచురించు కునే కవులు, రచయితలు తమ పుస్తకాన్ని తమ నివశిస్తున్న రాష్ట్ర ప్రచురణల రిజిస్ట్రారు వారి వద్ద 3 కాపీలు ఇచ్చి "1867 ముద్రణ మరియు పుస్తకముల రిజిస్ట్రేషను చట్టము యొక్క 9వ విభాగము మరియు 1960 ఆంధ్రప్రదేశ్ ముద్రణ మరియు పుస్తకముల రిజిస్ట్రేషను నియమావళిలోని 4వ నియమం మేరకు ప్రతి రచయిత, కవి విధిగా తము ప్రచురించుకునే పుస్తకాల వివరాలతో సహా రిజిస్టరు చేయించుకోవాలి. మరొక కాపీ కూడా సైటేషన్ నిమిత్తం వారికిచ్చి నమోదు చేయించు కుంటే ప్రతి ఏడు సైటేషన్ కమిటీ ఎన్నికచేసే కొత్త పుస్తకాల కొనుగోలుకు అవి ఎంతో ఉపయోగకారి అవుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో అయితే-



**రిజిస్ట్రార్ ఆఫ్ పబ్లికేషన్స్, 1-30-07, బ్రాంచి లైబ్రరీ బిల్డింగ్, శివాలయం పక్కన, మెట్ల బజార్, మంగళగిరి-522 503, అమరావతి, గుంటూరు జిల్లా.** వారికి

తెలంగాణలో అయితే- **ప్రచురణల రిజిస్ట్రారు వారి కార్యాలయము, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణం, అఫ్జల్‌గంజ్, హైదరాబాద్ -500 012** చిరునామాలో రిజిస్ట్రేషన్ చేయించు కోవచ్చు.

అలా చేయించుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి సదరు రచయితకు తమ గ్రంథం యొక్క వివరాలతో కూడిన ఒక రశీదు వస్తుంది. అది జాగ్రత్తగా భద్రపర్చు కోవాలి. ఒక రకంగా ఇది ఆ రచయితకు లభించిన 'కాపీరైటు' హక్కు లాంటిది. అదీకాక ఇలా నమోదు చేయించుకోవడం వల్ల భవిష్యత్తులో గ్రంథాలయాలనుండి తమ పుస్తకాలు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఆ వివరాలు వచ్చే సంచికలో.... అలాగే ఈ 4 ప్రధాన జాతీయ గ్రంథాలయాలకు కూడా ప్రతి రచయిత, కవి విధిగా ఒకొక్క గ్రంథాలన్ని ఉచితంగా పంపి రిజిస్ట్రేషన్ (వీలైతే రిజిస్టర్ పోస్ట్‌లో పంపాలి) చేయించుకోవాలి. అలా వారి నుండి వచ్చిన రశీదులను జాగ్రత్త పెట్టాలి. వాటి వల్ల భవిష్య త్‌లో ఆర్.ఆర్.ఆర్. ఎల్.ఎఫ్ కొలకత్తా వారు రచయితల నుండి పుస్తకాలు కొనే విషయంలో ఉపయోగ పడుతుంది. ఈ వివరాలు, ఆ గ్రంథాలయాల చిరునామాలు కూడా

**వచ్చే సంచికలో-**

**వార్త : ఏప్రిల్ 30 న విజయవాడలో ఇటీవల కృష్ణా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భంగా మండలి బుద్ధప్రసాద్‌గారికి అభినందన సభ ఘనంగా నిర్వహించారు.**

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Ramyabharati+May+to+July+2017](http://kinige.com/book/Ramyabharati+May+to+July+2017)**

* * *